★★★★★★★★★★★★★★★★★

# సూర్యకాంతానికి సన్మానమట...

—పొదర్తి వెంకటేశ్వర్లు

★★★★★★★★★★★★★★★★★

'సూర్యకాంతానికి సన్మానమట హో!'

—అన్న దప్పుల చప్పుడు ఊరంతా ప్రతిధ్వనించింది.

ఆ ప్రభాతపు వేళ ఆ విషయాన్ని ఊరు కోడై కూసింది.

ఒక గంట కాలంలో ఆ సంగతి గుప్పున అగ్గిలా రెగిసి, ఆ గ్రామం నలుమూలలా ప్రాకింది.

ఆ వార్త విని—

కాకులు "కావ్, కావ్" మని అరవటంమాని, ఒక్క క్షణం కన్ను మూసి ఏదో లోలో గొణుక్కున్నాయి.

చెట్లపై పెరుగుతున్న తెల్లటి మేఘాలు ఆ విషయం విని వెళ్తూ పైకి ఒక్కసారి ఎగిరి, తోకలు ఊపి, ఊరవతల వనాలవైపు ఏదో చెప్పుకొంటూ పోయాయి.

మాటలన్నీ తమ చెవుల గుహల్లో పెద్ద ఎత్తున వాద ప్రతివాదాలు చేస్తున్నాయి.

సన్మానాల లిస్టులో మిగిలిపోయిన గ్రామపెద్దలందరూ విసుక్కున్నారు. ఆ గ్రామ ప్రెసిడెంటు నోట మాట రాక, మెల్లగా మీసంపై నుంచి చేయి తీసివేశాడు.

పంపు దగ్గర అమ్మలక్కలంతా చెవులు కొరుక్కుంటున్నారు.

పంపు పెద్ద ఎత్తున శబ్దం చేస్తూ ధారాపాతంగా నీటిని నింపేస్తుంది.

రోడ్లన్నీ శాంతంగా నిట్టూరుస్తున్నాయి.

ఇంతటి సంచలనం కలిగించిన సూర్యకాంతానికి, ఆ గ్రామంలో ఒక ప్రత్యేకమైన కథ వుంది. అది:

సూర్యకాంతం రామాపుర గ్రామపు ఆడబడుచు. ఆమె భర్త పేరు రాఘవయ్య. 10 ఎకరాల భూమిగల రైతు. చాలా నెమ్మదస్తుడు, భార్యా విధే

యుడు, భర్త అంటే "భరించువాడు" అనే అర్థంలో రాఘవయ్య భార్యని సూర్యకాంతం భర్తని కొందరి వాదన. ఏది ఏమయినా సూర్యకాంతం ఏక పవిత్రురాలు. అందుకే ఆమె పతివ్రత అని నేను అంటాను.

ఆమె పెద్దమనిషయిన 2 నెలల తరువాత ఒక కొంటె వెధవ, ఎవ్వరూలేని సమయాన ఆమెపై చెయ్యి వేసాడు. ఫలితంగా చీవాట్లు, చెప్పు దెబ్బలు తిన్నాడు, సూర్యకాంతం అంతటితో ఆగక నలుగురిలో పంచాయితీ పెట్టించి, అతని గాలి తీయించింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఏ మగాడయిన ఆమె వైపు కన్నెత్తిచూస్తే ఒట్టు.

ఆమె బిందె పుచ్చుకొని పంపుదగ్గరకు వస్తే, పంపుదగ్గర బిందెలన్నీ గడగడలాడుతాయి. ఏ బిందయినా నిర్లక్ష్యంచేసి పంపు క్రిందకు దూకితే, నీటిధార రాకుండా పంపునోరు నొక్కేస్తుంది. అమ్మలక్కలు సాహసించి నోరు విప్పినా, చేతులు కలిపినా సూర్యకాంతానిదే పై చెయ్యి. ఖర్మంకాలి వారు వెళ్ళి తమ భర్తలతో మొరపెట్టుకొన్నా, ఆమె నోటికి ఝడిసి కిమ్మనరు.

ఆమె ఎంగిలి చేతితో కాకిని తరమగా ఇంతవరకు ఎవ్వరూ చూడలేదు. అనేక నిశిరాత్రులు ఆమె ఇంటికి కన్నాలువేసి తమకు అవసరమయినవి ఏమీ దొరకక, మూషికాలు విసిగిపోయి అసలాయింటి సంగతే మానిపోయాయి. దొంగలులేనిదే పోలీసులెందుకు! అందుకనే పిల్లులు నిరుద్యోగడిపార్టుమెంట్లో ఉద్యోగం చేస్తున్నాయి. దుడుకు క్రాకో కొట్టిన దెబ్బలను ఆ వూర్లో ఏ పశువు కూడా మరువలేదు. అతివృష్టి, అనావృష్టి సందర్భాలలో ఆమెచేత తిట్లు తినని మేఘాలు గగనంలో లేవంటే అతిశయోక్తి కాదేమో! సూర్యకాంతం ఇంటిలోని కసువునంతా 9 నెలలనుంచి మోస్తూ, ఇంతవరకు పంచాయతీవారిచేత గర్భవిచ్ఛిన్నం కలగనందుకు చింతిస్తూ, మంత్రిగారి సందర్శనాపేక్షతో ఎదురు చూస్తున్నాయి రోడ్లు. అంతటి గొప్ప పలుకుబడిని సాధించిన ఆమెను, ఊరి ప్రజలందరు "నిప్పు రవ్వ, అగ్గిపిడుగు, గయ్యాళి, రాకాసి, పగ రాయుడు, పిసినారి" ఇత్యాది పేర్లతో పిలుస్తారు.

ప్రొద్దుటే, దేవుడికివున్న సహస్ర నిక్‌నేమ్స్‌ను చదివి, ఆ వూరి గుడి పూజారి తరిస్తుంటే, సూర్యకాంతానికి వున్న శత నిక్‌నేమ్స్‌ను, నిత్యం ఏదో రూపంలో స్మరణచేసి ఆ వూరి ప్రజలు సంతోషపడుతున్నారు.

ఇటువంటి సూర్యకాంతానికి సన్మానమా?

సన్మానానికి కారణం తెలియక జనం బుర్రలు బద్దలుకొట్టుకుంటున్నారు. కాని ఫలితం శూన్యం.

o o o

ఆ సాయంత్రపువేళ, ఆ వూరిలో ఉన్న వేణుగోపాలస్వామి గుడి ఆవరణలో బ్రహ్మాండమైన బహిరంగసభ

ఏర్పాటు చేయబడింది. సభావేదిక అందంగా అలంకరించబడి, కరెంటులైట్లతో కాంతివంతమైంది. మంత్రివర్యులు, సన్మానితులు, ప్రముఖులు వేదికనలంకరించారు. సభ గ్రామప్రజలతోను, ఆసక్తిగల పలువ్యక్తులతోను కళకళలాడేస్తోంది. మంత్రిగారి అధ్యక్షతన సభ ప్రారంభమైంది. వారు మాట్లాడుతూ "రామాపుర మహాజనులారా! నేడు మహాసుదినం. ఈనాడు సూర్యకాంతానికి సన్మానం జరుగుట మీ గ్రామ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఈమె ఆదర్శమహిళ. మీ గ్రామపు ఆడపడుచు" అని ఇత్యాది పేర్లతో ఆమెను స్తోత్రం చేయటం మొదలుపెట్టారు. సత్కారం ముగ్గు ముప్పైమూడుసార్లు చూసిన ప్రేక్షకుడొకడు "ఆ విషయం మాకు తెలుసు పొగడ్తలు మాని పాయింట్లోకి రా" అని పెద్దగా అరిచాడు.

అనుకోని ఆక్షేపణకు తెల్ల మొగం వేసి అంతలోనే తేరుకుని ఎరువు తెచ్చుకున్న నవ్వును మొహంమీద తగిలించి వస్తున్నా... వస్తున్నా.... పాయింట్లోకొచ్చేస్తున్నా....జనాన్ని తన కనుసన్నలలో భయపెట్టో బెదిరించో.... అదిరించో.... అదిలించో .... విదిరించో .... వుంచేసుకున్న సూర్యకాంతం ఎన్నికల్లో కనక పోటీ చేసి గెలిచేయటం ఖాయమైనా పోటీచేయకుండా మాకు పోటీకి రాకుండా వున్నందుకు సన్మానించకుండా ఎలా ఉండగలం ? అందుకే మా కృతజ్ఞతను ఇలా వ్యక్తం చేస్తున్నాము అంటూ చెప్పేశారు. అదేదో తన్ను పొగిడేశారనుకుని తెగసంబరపడిపోయిన సూర్యకాంతము ఓసారి లేచి నుంచుని జనానికో నమస్కారం పెట్టేసింది. అయితే మంత్రిగారు ఈ ఒక్క ఊరిని మాత్రమే వేధిస్తున్నందుకు సంతోషముగా వుందని మెల్లగా అనుకోవటము ఆమెకు వినపడలేదు. ఈ సన్మానము సందర్భంగా ఆమెకొక ప్యాక్ చేసిన పెట్టెను బహూకరించారు. ఆ పెట్టెలో నోర్మూసుకున్న కోతిబొమ్మ ఉన్న విషయం ఆమె ఇంటికెళ్ళి పెట్టెవిప్పితేగానీ తెలీదు.

★

## "స్మైయిల్ ప్లీజ్"

మొన్న పంచాయతి ఎన్నికల్లో తన ఓటు వేద్దామని వెళ్ళిన య.పి.గార్ని అధికారులు మీ ఓటు ఎప్పుడో పడిపోయింది. మళ్ళా ఎట్లా వేస్తారు అన్నారట!!

★ ఆయన గెలిచినట్లుగానే అసర్పంచ్ గూడా గెలుద్దాం అని అనుకున్న వుంది. గురువా!!

"అయ్యవారు"